


దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

# నీలగిరి శంఖారావమ్

సమగ్ర సమాచార దర్శిని    తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ    సంపుటి :05    సంచిక :99    ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్    శనివారం 01-08-2026    పేజీలు : 4    వెల : రూ. 3/-

## కేటీఆర్ హస్తిన పర్యటనల వెనుక...

హైదరాబాద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరసగా ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. విపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇటీవల హస్తిన బాట పట్టడం ఒకింత రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. అధికార పక్షంలో ఉన్న వారు సహజంగా హస్తినకు వెళ్లి కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి చర్చించడం ఎక్కడైనా జరుగుతుంది. కానీ తెలంగాణలో మాత్రం కేటీఆర్ ఇటీవల కాలంలో వరసగా ఢిల్లీకి వెళుతూ కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించడం హాట్ టాపిక్ గా మారింది. ఒక రకంగా రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఇదొక రకమైన సవాల్ విసురుతున్నట్లే అనుకోవాల్సి ఉంటుంది... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. కొన్నిరోజుల క్రితం కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి ఆదిలాబాద్ లో సీసీఐ ఏర్పాటుకు ప్రయత్నించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కోరుతూ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈనెల 1వతేదీన కేటీఆర్ నేతృత్వంలోని బృందం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. రెండు వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం కూడా చర్చనీయాంశంగా మారింది. తాజాగా మరోసారి ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కేటీఆర్ కలిశారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు, ఐటీ



విస్తరణ మరియు జాతీయ రాజకీయ వ్యూహాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపినట్లు వార్తలు వచ్చాయి. ఆర్ ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి సిరిసిల్ల రైల్వే ప్రాజెక్టుతో పాటు తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే పనులపై చర్చించారు. రాష్ట్రంలో కొత్త ఐటీ సంస్థల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన గురించి కేంద్ర పెద్దలతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం, జాతీయ స్థాయిలో పార్టీ ఉనికిని చాటడం ఈ పర్యటనల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తుంది. మొత్తం మీద కేటీఆర్ హస్తిన టూర్లు ఇటు అధికార పార్టీలో కాక రేపుతున్నాయి. కేంద్రమంత్రులను కలిసి రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించడం సరికొత్త రాజకీయ ఎత్తుగడగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కేసులో ట్విస్ట్..



హైదరాబాద్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపుల కేసు నమోదైంది. పెళ్లి చేస్తానని నమ్మించి తనను లైంగికంగా వేధించడంతో పాటు మోసం చేశాడంటూ ఓ యువతి ఫిర్యాదు చేయగా, పోలీసులు ఈనెల 26న కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. ఉద్యోగ ఇంటర్వ్యూ పేరుతో తనను ఫ్లాట్‌కు పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడని, అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం కొనసాగించాడని పేర్కొంది. అలాగే తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు చిత్రీకరించాడని ఆరోపించింది. అంతేకాకుండా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడుల పేరుతో తన వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడని, తన మొబైల్ ఫోన్‌ను యాక్సెస్ చేసి తన స్నేహితురాలికి కూడా ఇదే తరహాలో సందేశాలు పంపి పరిచయం పెంచుకున్నాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు రేగా కాంతారావుపై బీఎన్ఎస్ సెక్షన్ 69తో పాటు సెక్షన్ 351(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.రేగా కాంతారావుపై కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. తాను ఫిర్యాదు చేయకుండా ఎలా కేసు నమోదు అయిందో అంటూ బాధిత మహిళ పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఈ అంశాలపై పూర్తిస్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది. నిజంగానే మహిళ ఫిర్యాదు చేసిందా? అనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.

## తెలంగాణ 'సర్'ను పరిశీలించిన నవీన్ కుమార్



హైదరాబాద్,ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ నవీన్ కుమార్ తెలంగాణలో పర్యటించారు. సర్ ప్రక్రియను సమీక్షించేందుకు ఆయన రాష్ట్రానికి వచ్చారు. అంతకుముందు ఆయనకు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వాసం వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు.నవీన్ కుమార్ సుదర్శన్‌రెడ్డితో రాష్ట్రంలో జరుగుతున్న 'సర్' ప్రక్రియ పురోగతిపై చర్చించారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎలక్షన్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడారు.

## కాంగ్రెస్ ప్రాజెక్టులకు ఎప్పుడైనా సమస్యలు వచ్చాయా?



హైదరాబాద్: ప్రజలు సంతోషంగా ఉండాలనే ఆలోచన బిఆర్ఎస్ కు లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందా అనేదే బిఆర్ఎస్ ఆలోచనని అన్నారు. ఈ సందర్భంగా సిఎల్పి కార్యాలయం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు ఇప్పటి వరకు ఒక్క పగులు కూడా రాలేదని తెలియజేశారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులకు ఎప్పుడైనా సమస్యలు వచ్చాయా? అని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు తుమ్మిడిహట్టి వద్ద రూ. 15 వేల కోట్ల పనులు పూర్తయ్యాయని, జైపూర్ చెరువు నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి నేరుగా నీళ్లు వదలొచ్చునని అడ్లూరి లక్ష్మణ్ సూచించారు. లిఫ్ట్ పెట్టి నీళ్లు వదిలితే మిషన్లు కొనొచ్చునని, కమీషన్లు తీసుకోవచ్చుననేదే బిఆర్ఎస్ ఆలోచనని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే బిఆర్ఎస్ నాయకులు ఎందుకు సమాధానం చెప్పలేదు? అని ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్ చెప్పినవన్నీ అబద్ధాలని తేలిందని, వారివల్లే నీళ్లొచ్చాయని బిఆర్ఎస్ నేతలు చెప్పుకున్నారని ధ్వజమెత్తారు. వర్షాలు కురిస్తే ఓర్వలేకపోతున్నారని, బిఆర్ఎస్ నేతలు కరువును కోరుకుంటున్నారని, కరువు రావాలని..కాంగ్రెస్ ఖతం కావాలని బిఆర్ఎస్ కోరిక అని అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు.

## లాల్‌దర్వాజా బోనాలకు సర్వం సిద్ధం

చంపాపేట్ : రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరిగే ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో శుక్రవారం శిఖర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. 120 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలు హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని అన్నారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని, అదే తరహాలో లాల్‌దర్వాజా బోనాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్న ఆయన, 2 వేల మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, ఆర్అండ్‌బీ తదితర శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఈవ్‌టీజింగ్, చైన్‌స్నాచింగ్‌లు, జేబుదొంగతనాలు వంటి ఘటనలు చోటుచేసుకోకుండా క్రైమ్ విభాగం, షీ టీమ్స్ ఆధ్వర్యంలో 24 గంటల ప్రత్యేక



నిఘా కొనసాగుతోందన్నారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ (సౌత్ రేంజ్) తఫ్షిర్ ఇక్బాల్, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఎండోమెంట్స్ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ పేరు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్,సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌కి దివంగత మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్థానంలో మర్రి చెన్నారెడ్డి పేరు మారుస్తూ ప్రభుత్వం తీసుకుంది. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలువైపులా 'టిమ్స్' పేరుతో సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టించారు. అసెంబ్లీ ఎన్నికల సమయానికి అంటే ఏడాది కాలంలోనే అన్ని దవాఖానల నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను నిలిపివేసింది. అడ్డగోలు ఆరోపణలు చేస్తూ కాలం గడిపింది. అయితే బీఆర్ఎస్‌తోపాటు




ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడితో తిరిగి పనులను పట్టాలెక్కించింది. గత సంవత్సరమే మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

## రంగనాథ్ కు మద్దతుగా రేవంత్

హైదరాబాద్, హైదరాబాద్ నగర రూపురేఖలను మారుస్తామని.. చెరువులు, ఆక్రమణలను ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైడ్రా ను తెరపైకి తెచ్చింది. అయితే ఇప్పుడిది రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. హైడ్రాను సీఎం రేవంత్ రెడ్డి తన 'బ్రెయిన్ చైల్డ్'గా భావిస్తుంటారు. అందుకే హైడ్రా కమిషనర్‌గా సమర్థుడిగా పేరొందిన ఐపీఎస్ అధికారి రంగనాథ్‌ను నియమించి, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. అయితే, ఇటీవల హైకోర్టు రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని, ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని ఆదేశించడంతో ఈ ఉదంతం ఒక్కసారిగా కీలక మలుపు తిరిగింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్లే కనిపించినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఈ అంశంలో అంగుళం కూడా వెనక్కి తగ్గడానికి సిద్ధంగా లేరు. ఎలాగైనా రంగనాథ్‌నే అదే పదవిలో కొనసాగించాలనే దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగింది. అధికారుల నియామకం, బదిలీలు అనేది సంపూర్ణంగా ప్రభుత్వం పరిధిలోని అంశమని, ఇందులో కోర్టు జోక్యం సరికాదనే బలమైన వాదనను వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ నిపుణులతో వరుస సమావేశాలు నిర్వహించి లీగల్ ఆప్షన్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి రాగానే దీనిపై తుది సమీక్ష నిర్వహించి, హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారు. కోర్టు ఆదేశాలపై స్టే తెచ్చుకోవడమే కాకుండా, రంగనాథ్ బాధ్యతలను యథాతథంగా కొనసాగించేలా న్యాయపోరాటం చేయాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. రాజకీయ కోణంలో చూస్తే, హైడ్రా అనేది కేవలం ఒక ప్రభుత్వ విభాగానికో లేదా ఆక్రమణల తొలగింపుకో పరిమితమైన అంశం కాదు. ఇది రేవంత్ రెడ్డి పొలిటికల్ ఇమేజ్‌తో నేరుగా ముడిపడి ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి అత్యంత ఆవేశంగా, పట్టుదలతో ముందుకు తీసుకెళ్లిన ప్రాజెక్ట్ హైడ్రా. ఇప్పుడు కోర్టు

## వేములవాడలో వర్షయాగం చేయబోతున్నా



వేములవాడ: కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోతే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీళ్లే రావని బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ చేసిన ప్రచారమంతా డొల్ల అని, అబద్ధాలని తేలిపోయిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుంచి ఒక్క చుక్క నీటిని ఎత్తిపోయకున్నా ప్రకృతి సహకారంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండిపోయిందని, బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలకు ప్రకృతి స్వయంగా సమాధానం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. గోదావరి నీటిని మేడిగడ్డ (కన్నెపల్లి పంప్ హౌస్) నుంచి రివర్స్‌లో ఎత్తిపోస్తేనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుందన్న బీఆర్ఎస్ నేతల విష ప్రచారాన్ని ఎగువన కురిసిన వర్షాలు పటాపంచలు చేశాయని ఆది శ్రీనివాస్ అన్నారు. కడెం ప్రాజెక్టు నుంచి వచ్చిన భారీ వరదతో పాటు స్థానిక పరీవాహక ప్రాంతాల వర్షాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రస్తుతం 96 శాతం నిండిందని వివరించారు. గురువారం రాత్రి నాటికి ప్రాజెక్టులోకి ఏకంగా 3.5 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, అందులో కడెం నుంచి 1.5 లక్షల క్యూసెక్కులు, స్థానిక పరివాహకం నుంచి 2 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందన్నారు. దీంతో ప్రాజెక్టులోని 62 గేట్లలో 15 గేట్లు ఎత్తి 1.5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్లంపల్లి నీళ్లను 'కాళేశ్వరం నీళ్లు' అని చెప్పుకుంటారా?

కరువును కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూశారని, కానీ దేవుడు ప్రజా పాలనకు అండగా నిలిచారని ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు, అక్కడి నుంచి మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు నీటిని పంపిస్తాం. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచి వచ్చే ఈ నీటిని బీఆర్ఎస్ నేతలు తమ 'కూలేశ్వరం' (కాళేశ్వరం) నీళ్లుగా ప్రచారం చేసుకోవడానికి సిగ్గుపడాలి" అని ఆయన మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావుల నీచ ప్రచారాలను, అబద్ధాలను రైతులు ఇప్పటికైనా గమనించాలని కోరారు. అలాగే, నియోజకవర్గ సుభిక్షం కోసం వేములవాడలో వర్షయాగం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు.



సంపాదకీయం
శనివారం 01-08-2026

# ఉద్యోగులలో ఎఫర్ట్ రిసెషన్

ముఖ్యంగా యువ ఉద్యోగులు పనిపై తమ దృక్పథాన్ని మార్చుకుంటుండగా, కృత్రిమ మేధస్సు ఉద్యోగ ప్రపంచాన్ని వేగంగా ప్రభావితం చేస్తోంది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా 2026 తాజా అధ్యయనం ప్రకారం భారతీయ సంస్థల్లో 'ఎఫర్ట్ రిసెషన్ అనే కొత్త ధోరణి కనిపిస్తోంది. అంటే ఉద్యోగులు తమ విధుల్లో భాగం కాని అదనపు బాధ్యతలు స్వచ్ఛందంగా తీసుకోవడానికి ఆసక్తి చూపడం తగ్గుతోందని నివేదిక వెల్లడించింది.దేశవ్యాప్తంగా సర్వే చేసిన 380 సంస్థల్లో 240 సంస్థలు (63%), గత ఏడాదితో పోలిస్తే ఉద్యోగుల అదనపు కృషి తగ్గిందని తెలిపాయి. సగటున ఈ తగ్గుదల 5 శాతంగా నమోదైంది. నివేదిక ప్రకారం, ఉద్యోగులు ఎవరూ చెప్పకుండానే ఆలస్యంగా పనిచేయడం, తమ బాధ్యతలకు అతీతంగా సమస్యలను పరిష్కరించడం, స్వచ్ఛందంగా అదనపు బాధ్యతలు స్వీకరించడం వంటి అంశాలనే 'డిస్క్రెషనరీ ఎఫర్ట్'గా నిర్వచించారు. ప్రస్తుతం భారత ఉద్యోగుల్లో జెన్ జీవాటా 26 శాతానికి చేరుకుంది. ఇది 2023తో పోలిస్తే దాదాపు రెండింతలు. ఈ తరం ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేయడం కంటే పని-వ్యక్తిగత జీవితం సమతుల్యత, అనువైన పని విధానం, నిరంతర నైపుణ్యాభివృద్ధి, కెరీర్ పురోగతి, అర్థవంతమైన పని, మానసిక ఆరోగ్యం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అధ్యయనం పేర్కొంది. అదే సమయంలో ఏఐ ప్రభావంతో ఉత్పాదకతను కొలిచే విధానంలో కూడా మార్పులు వస్తున్నాయి. అయితే తాజా నివేదిక ప్రకారం ఉద్యోగుల అదనపు కృషి తగ్గుదల అన్ని రంగాల్లో ఒకేలా ఉండటం లేదు.రిటైల్ రంగంలో 88%, ఐటీ మరియు ప్రొఫెషనల్ సర్వీసెస్‌లో 77%, నిర్మాణం, రియల్ ఎస్టేట్‌లో 71%తయారీ (మాన్యుఫ్యాక్చరింగ్)లో కేవలం 44% తగ్గుదల నమోదైందని తెలిపాయి.ఉద్యోగులు తమ నాయకులు తమ సంక్షేమాన్ని నిజంగా పట్టించుకుంటున్నారని భావిస్తే 99 శాతం మంది అదనపు కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారని అధ్యయనం తెలిపింది. అదే నాయకత్వంపై నమ్మకం లేకపోతే ఈ సంఖ్య 29 శాతానికి పడిపోతోంది. అలాగే నాయకులు స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటే 98 శాతం మంది ఉద్యోగులు అదనపు బాధ్యతలు తీసుకుంటారని, అలాంటి నాయకత్వం లేకపోతే ఈ సంఖ్య 32 శాతానికి మాత్రమే పరిమితమవుతుందని నివేదిక వెల్లడించింది.ఉద్యోగులు తమ నాయకులు తమ సంక్షేమాన్ని నిజంగా పట్టించుకుంటున్నారని భావిస్తే 99 శాతం మంది అదనపు కృషి చేయడానికి సిద్ధంగా ఉంటారని అధ్యయనం తెలిపింది. అదే నాయకత్వంపై నమ్మకం లేకపోతే ఈ సంఖ్య 29 శాతానికి పడిపోతోంది. అలాగే నాయకులు స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటే 98 శాతం మంది ఉద్యోగులు అదనపు బాధ్యతలు తీసుకుంటారని, అలాంటి నాయకత్వం లేకపోతే ఈ సంఖ్య 32 శాతానికి మాత్రమే పరిమితమవుతుందని నివేదిక వెల్లడించింది.దట్ కల్చర్ థింగ్ సంస్థకు చెందిన ఆర్గనైజేషనల్ సైకాలజిస్ట్ గుర్లీన్ బరువా అభిప్రాయం ప్రకారం ఇది పని పట్ల నిబద్ధత తగ్గిపోవడం కాదని, పనిని చూసే విధానం మారుతున్న సంకేతమని పేర్కొన్నారు. పని పట్ల నిబద్ధత అంటే కేవలం ఎక్కువ గంటలు పనిచేయడం లేదా ఎప్పుడూ బిజీగా కనిపించడం మాత్రమే కాదు. సమస్యలను సమర్థంగా పరిష్కరించడం, నాణ్యమైన ఫలితాలు ఇవ్వడం, బృందంతో సమన్వయంగా పనిచేయడం కూడా నిజమైన వర్క్ ఎథిక్‌లో భాగమే అని ఆమె చెప్పారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఏఐ కారణంగా ఉద్యోగాల స్వరూపం మారుతోంది. ముఖ్యంగా ప్రారంభ స్థాయి ఉద్యోగాల్లో గంటల కొద్దీ పనిచేయడం కంటే సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, సాంకేతికతను సమర్థంగా వినియోగించడం కీలకంగా మారుతోంది. అలాగే వర్క్ ఫ్రం హోమ్, హైబ్రిడ్ వర్క్, మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన కారణంగా ఉద్యోగులు తమ వ్యక్తిగత సమయానికి ఎక్కువ విలువ ఇస్తున్నారు. నేటి ఉద్యోగులు అదనపు కృషి చేయడానికి సిద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కృషికి స్పష్టమైన ఉద్దేశం, గుర్తింపు, విశ్వాసం, అర్థవంతమైన పని ఉంటేనే ముందుకు వస్తున్నారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు



హైదరాబాద్, తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే,.. ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం.. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.అయితే ధరల పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రం ప్రకారం.. భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు, ఎరువులు-ఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది.పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న రోజుల్లో బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్చరించింది. ప్రస్తుతానికి మార్కెట్‌లో ధాన్యపు నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బియ్యం వ్యాపారాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని తాజా పాలసీ పత్రంలో స్పష్టం చేశారు. సెంటర్ ఫౌండింగ్ డైరెక్టర్ సమరేందు మొహంతి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఆసియాలోని ప్రధాన వరి సాగు ప్రాంతాలపై ఎల్ నినో ప్రభావం పడితే, దిగుమతి చేసుకునే దేశాలు ముందుగానే నిల్వలు పెంచుకోవడానికి మొగ్గు చూపుతాయి.దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ఉత్పత్తి స్థిరంగా ఉండి, ప్రభుత్వాలు ఎగుమతి ఆంక్షలు విధించకపోతే, ఆందోళన కొనుగోళ్లు లేకపోతే ధరలు కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెరుగుతాయన్నారు. మధ్యస్థ ఉత్పత్తి నష్టాలు, ఆగ్నేయాసియా దేశాలు ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు పెంచుకోవడం వల్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు ఎగిసే అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన ఉత్పత్తి నష్టాలు, విస్తృతమైన ఎగుమతి నిషేధాలు, పానిక్ బైయింగ్ చోటు చేసుకుంటే మాత్రం గ్లోబల్ మార్కెట్‌లో బియ్యం ధరలు ఇప్పుడున్న ధరలకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రపంచ బియ్యం మార్కెట్‌ను స్థిరీకరించడంలో భారత్ పాత్ర అత్యంత కీలమని అధ్యయనం స్పష్టం చేసింది. ఉత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆహార ధాన్యాల నిల్వల్లో భారత్ అగ్రగామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే, దేశీయ అవసరాలరీత్యా భారత్ మళ్లీ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే.. అది అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుందని హెచ్చరించారు.ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం, పారదర్శకమైన వాణిజ్య విధానాలు, ఎప్పటికప్పుడు సరైన మార్కెట్ సమాచారం అందుబాటులో ఉండటం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్న తరుణంలో ఇప్పుడు బియ్యం ధరలు కూడా పెరిగితే సామాన్యుల జీవనం కష్టతరమవుతుందని అంటున్నారు. ఇలా అయితే జీవించటం కష్టమేనని అంటున్నారు.పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 10-20 శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో.. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 30-50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలు కొనసాగితే వినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఈసారి 'ఆల్ఫా' వంతు!



న్యూఢిల్లీ,జంతర్ మంతర్ వేదికగా జెన్ జీ తరం సృష్టించిన పెను సంచలనం గురించి అందరూ ఇంకా చర్చించుకుంటుండగానే... తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆల్ఫా తరం కూడా తరగతి గదుల్లోంచి బయటికొచ్చింది. ఉత్తరాదిన ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్‌లతో పాటు మహారాష్ట్రలో సైతం పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, బెంచీలవంటి కనీస సదుపాయాలు కల్పించాలనీ, అన్ని పాఠ్యాంశాలకూ టీచర్లను నియమించాలనీ కోరుతూ సాగుతున్న ధర్నాల వెనక కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) సాధించిన విజయాల స్ఫూర్తి ఉన్నదని తెలుస్తూనే ఉంది. పాలకుల్ని నిలదీసిన జెన్ జీ తరాన్ని చూసి అసహ్యించుకున్న ఎంపీ కంగనా రనౌత్ లాంటివారు ఈ ఆల్ఫా తరానికి ఎలాంటి శాపనార్థాలు పెడతారో చూడాల్సివుంది. బిహార్‌లోని గయ జిల్లాలో విద్యార్థులు అతి పెద్ద ధర్నా నిర్వహించడమే కాదు... తమ డిమాండ్లు తెలుసుకోవటానికొచ్చిన ప్రభుత్వా ధికారిని వెనక్కిపంపారు. తాము జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్)తో తప్ప మాట్లాడబోమని చెప్పటంతో ఆయనే రావాల్సివచ్చింది. అన్నిచోట్లా ఒకే రకమైన సమస్యలు. అందరిదీ ఒకే రకమైన కథ. చదువు చుట్టూ ఇన్ని సమస్యలుండగా 'వికసిత్ భారత్' ఎలా సాధ్యమో పాలకులు చెప్పాలి. దేశంలో ప్రాథమిక విద్య మొదలు విశ్వవిద్యాలయ విద్యవరకూ అంతా అస్తవ్యస్థంగా ఉంది. ఎక్కడ చూసినా శిథిలాలను తలపించే బడులు, అరకొర సదుపా యాలు వెక్కిరిస్తుంటాయి. సరిపడా ఉపాధ్యాయులుండరు. యాదృచ్ఛికంగానే కావొచ్చు గానీ... రాజ్యసభలో గురువారం పాఠశాల విద్య గురించి అడిగిన ప్రశ్నకు విద్యామంత్రిత్వ శాఖ ఇచ్చిన జవాబు దిగ్భ్రమ గొలుపుతుంది. దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య 1,00,843 అని ఆ శాఖ సహాయమంత్రి చెప్పారు. అందులో 16,357 పాఠశాలలతో ఆంధ్రప్రదేశ్ తొలి స్థానంలో ఉంటే జార్ఖండ్(9,827), మహారాష్ట్ర(9,269), కర్ణాటక(8,042), ఉత్తరప్రదేశ్(7,874) తదనంతర స్థానాల్లో ఉన్నాయి. అలాగని మిగిలిన స్కూళ్లు బాగున్నాయని కాదు. రాజస్థాన్‌లోని ఒక పాఠశాలలో కేవలం చరిత్ర, హిందీ పాఠ్యాంశాలకు మాత్రమే టీచర్లున్నారు. మరో పాఠశాలలో 1,2,3 తరగతులకు అసలు టీచర్లే లేరు. తక్షణం టీచర్ల నియామకం జరగకుంటే పాఠశాలకు తాళాలేసి, రహదారి దిగ్బంధిస్తామని పిల్లలు హెచ్చరించారు. చివరకు అప్పటికప్పుడు నలుగుర్ని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులిచ్చారు. మరో ముగ్గుర్ని పది రోజుల్లో నియమిస్తామనటంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్‌లో లిఖితపూర్వక హామీ దొరికేవరకూ ఇంటర్ విద్యార్థులు ధర్నా కొనసాగించారు. సెకండరీ విద్యలో 2023--24లో ఆడపిల్లల్లో 12.6 శాతంగా ఉన్న డ్రాపౌట్లు 2025-26కు 8 శాతానికి తగ్గాయని పార్లమెంటుకు సమర్పించిన నివేదిక చెబుతోంది. కానీ ఇప్పటికీ 8 శాతంమంది పిల్లలు ఆ స్థాయికొచ్చాక చదువులు మానుకుంటున్నారంటే ఆవేదన కలుగుతుంది. దీన్ని అంకెల్లోకి మారిస్తే లక్షల్లో ఉంటుంది. ఇది మన అధ్వాన్న స్థితికి అద్దం పడుతుంది. పేదరికం మొదలుకొని పాఠశాలలో సదుపాయాల లేమి వరకూ ఇందుకు ఎన్నో కారణాలుండొచ్చు. వాటిని సరిచేయటానికి పూనుకొనే వరకూ ఇలాంటి పిల్లలు చదువులకు దూరంకాక తప్పదని పాలకులు గుర్తించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ బడి పిల్లల వ్యథ మరో రకం. అక్కడ గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 11,700 కోట్లు వ్యయం చేసి 'నాడు-నేడు' కింద 38,059 పాఠశాలల రూపురేఖల్ని మార్చింది. కార్పొరేట్ విద్యాసంస్థల్ని తలదన్నేలా 60,000 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, 10,000 స్మార్ట్ టీవీలు అమర్చి తరగతి గదుల్ని డిజిటల్ లెర్నింగ్ స్పేస్‌లుగా మార్చింది. పిల్లలకు దాదాపు ఆరు లక్షల ట్యాబ్‌ల్ని అందించి పాఠాల్ని సులభంగా అవగాహన చేసుకునేందుకు తోడ్పడింది. ఇప్పుడు ఉత్తరాదిన వినబడుతున్న డిమాండ్లతోపాటు మరెన్నో నాలుగేళ్ల క్రితమే అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు అందులో చాలా భాగం అటకెక్కాయి. గుక్కెడు మంచినీళ్లు, పరిశుభ్రమైన పరిసరాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం కరువయ్యాయి. గతంలో సకల సదుపాయాలతో వర్ధిల్లిన బడులన్నీ ఇప్పుడు బావురుమంటున్నాయి. అనేకం మూతబడ్డాయి. అందుకే ఉత్తరాది పిల్లల స్ఫూర్తితో రేపో మాపో ఏపీ ఆల్ఫా తరం కూడా తిరగబడినా ఆశ్చర్యం లేదు.

# తెరపైకి ఎండ్రిన్ పార్టీ

హైదరాబాద్, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ నిరుద్యోగ యువతను తట్టిలేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, రాజకీయ హామీల ఉల్లంఘనకు నిరసనగా తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, పోలీస్ జేఏసీ నేతలు ఏకమై 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యల సమగ్ర పరిష్కారమే అజెండాగా రూపుదిద్దుకున్న ఈ నిర్ణయం, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ఈ సంచలనాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే ప్రధాన కారణమని నిరుద్యోగ నాయకులు స్పష్టం చేశారు. "మీరు ఒర్లినా, పొర్లుదండాలు పెట్టినా.. ఎండ్రిన్ తాగి బావిలో దూకినా పోలీస్ ఉద్యోగాలు పెంచడం సాధ్యం కాదు" అంటూ సీఎం చేసిన కామెంట్స్ నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చాయి. దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువత ఆవేదనను ఎద్దేవా చేసేలా ఉన్న ఈ వ్యాఖ్యలకు నిరసనగానే, ఆ పదాలనే ప్రత్యర్థులపై వ్యంగ్యాస్త్రంగా మలచి 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ'కి పురుడుపోశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గొంతును చట్టసభలు, రాజకీయ వేదికలపై వినిపించడమే ఈ నూతన వేదిక లక్ష్యమని ప్రతినిధులు వెల్లడించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను కూడా పెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత గడువులోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన యువత కోసం 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 నియామక ప్రక్రియను ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేకుండా పారదర్శకంగా వేగవంతం చేయాని డిమాండ్ చేశారు.పార్టీ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద పూ ర్తి చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలో భారీ ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విప్లవ పోరాటాల ప్రతీక మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ ఎండ్రిన్ పార్టీ అధికారిక లోగోను ఆవిష్కరించి తొలి బహిరంగ సభ ద్వారా తమ బలాన్ని చాటుకోనున్నారు.

# కాపు ఓట్ల కోసం రేసు

విజయవాడ,ఆంధ్రప్రదేశ్ లో కాపు సామాజికవర్గం ఓట్ల కోసం ఇప్పుడు రేసు ప్రారంభమయింది. అన్ని పార్టీలు కాపు సామాజికవర్గం ఓటు బ్యాంకును సొంతం చేసుకునేందుకు పోటీ పడుతున్నాయి. కాపు సమావేశాల పేరిట ఆ సామాజికవర్గానికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నాయి. వైసీపీ, టీడీపీ ఈ రకమైన ప్రయత్నాలు మొదలు పెట్టాయి. కాపులు తమ వెంటే ఉంటారని జనసేన మాత్రం కొంత వెనకబడి ఉన్నా పవన్ వెనకే ఉంటారన్న ధీమాలో ఉంది. ఇక బీజేపీ కూడా ఏ మాత్రం తగ్గడం లేదు. తరచూ సమావేశాలు పెట్టడంతో పాటు కాపు రిజర్వేషన్ల ఉద్యమాన్ని మరొకసారి తెరపైకి తెచ్చేందుకు వీరు ప్రయత్నిస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు సామాజికవర్గానికి అన్యాయం చేస్తుందని వైసీపీ ఆరోపిస్తుంది. కాపు కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయకపోగా వారికి పదవుల విషయంలోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెబుతోంది. ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బలంగా ఉన్న కాపు సామాజికవర్గం ఓటు బ్యాంకును తమ వైపునకు రప్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే తోట త్రిమూర్తులు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వెంకటాపురంలో వైసీపీ కాపు నేతలతో సమావేశమై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సిద్ధమవ్వాలని నిర్ణయించారు. వైసీపీ తర్వాత అన్ని ప్రాంతాల్లో సమావేశాలను ఏర్పాటు చేసి కాపు నేతలతో పాటు ప్రజలను కూడా ఏకతాటిపైకి తేవాలని ప్రయత్నిస్తున్నాయి. త్వరలోనే మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు వైసీపీ సిద్ధమవుతుంది... టీడీపీ కూడా కాపు సామాజికవర్గంలో బలం మరింత పెంచుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. కాపు సామాజికవర్గం టీడీపీ నేతలు సమావేశమై దీనిపై చర్చించారు. అంతేకాకుండా ప్రభుత్వంపై కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని ఒత్తిడి తేవాలని నిర్ణయించాయి. దీనికి బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన కోస్తా జిల్లా నేత కావడంతో త్వరలోనే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటించి టీడీపీ కాపు సామాజికవర్గం నేతలను ఏకం చేయాలని ప్రయత్నంలో ఉన్నారు. మరొకవైపు టీడీపీ కాపులకు ఇస్తున్న ప్రాధాన్యత మరే ప్రభుత్వంలో ఇవ్వడం లేదని ప్రచారం చేయాలని కూడా నిర్ణయించారు. అధినాయకత్వం ఆశీస్సులతోనే ఈ కార్యక్రమానికి టీడీపీ కాపు సామాజికవర్గం నేతలు శ్రీకారం చుట్టినట్లు తెలిసింది. మొత్తం మీద ఈ రేసులో ఎవరిది పై చేయి అవుతుందన్నది రానున్న కాలమే చెబుతుంది.

పదవుల కోసం తపన

తెలుగుదేశం పార్టీలో కాపు నేతలు పదవుల కోసం పరితపిస్తున్నారు. ముఖ్యంగా తమకు మంత్రి పదవి దక్కలేదన్న భావన చాలా మందిలో ఉంది. జనసేన కారణంగానే తమకు మంత్రి పదవులు దక్కలేదన్న భావనలో వారిలో గట్టిగా ఉన్నట్లుంది. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తరచూ చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. అందుకే వీలు దొరికినప్పుడల్లా టీడీపీ కాపు సామాజికవర్గం నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అదే అర్థం వచ్చేలా చెబుతున్నాయి. జనసేనతో పొత్తు తర్వాత తమకు ప్రాధాన్యత తగ్గిందన్న భావన కనిపిస్తుంది. తమ పార్టీకి చెందిన నాయకత్వాన్నే ఆయన ప్రశ్నిస్తున్నారు. పదే పదే బొండా ఉమామహేశ్వరరావు చేస్తున్న కామెంట్స్ పార్టీని ఇరకాటంలోకి నెడుతున్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనూ బొండా ఉమామహేశ్వరరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి మంత్రి పదవులు దక్కలేదని, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు మాత్రం మంత్రి పదవులు వచ్చాయన్నారు. కొలుసు పార్థసారధి, సవిత, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ లకు మంత్రి పదవులు దక్కడాన్ని ప్రశ్నించారు. తాము మాచర్లలోనూ అనేక ఘటనలోనూ పార్టీకోసం ఇబ్బందులు పడినా మంత్రి పదవులు రాలేదన్నారు. కానీ పార్టీని నమ్ముకుని మాత్రమే పనిచేస్తామని చెప్పిన బొండా ఉమామహేశ్వరరావు తాజాగా ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం రేపాయి.ముద్రగడ పద్మనాభం సంతాప సభలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ముద్రగడ చేసిన పోరాటం వల్లే 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారం కోల్పోవాల్సి వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ముద్రగడ సంతాప సభలో బొండా ఉమ వ్యాఖ్యలుముద్రగడ పద్మనాభం మరణం కాపు సామాజిక వర్గానికి తీరని లోటని ఆయన కొనియాడారు.కాపు జాతి హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం ముద్రగడ జీవితాంతం నిర్విరామంగా పోరాడారని గుర్తుచేశారు.ఆయన ఆశయాలను సాధించడమే ముద్రగడకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.2019 ఎన్నికల సమయంలో ముద్రగడ చేపట్టిన ఉద్యమ ప్రభావం రాజకీయంగా తమ పార్టీపై గట్టిగా పడిందని, అందుకే టీడీపీ అధికారం కోల్పోయిందని ఓపెన్‌గా వ్యాఖ్యానించారు. అంతేకాదు.. పార్టీ నాయకత్వాన్ని కొందరు తప్పుదోవపట్టించి, ముద్రగడపై వ్యతిరేకత పెంచారని, అదే ఓటమికి కారణమయిందని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య బోట్ల పంచాయితీ

కర్నూలు, నంద్యాల జిల్లా నిందికొట్కూరు పరిధిలోని కొత్తపల్లి మండలంలో కృష్ణా నది మధ్యలో ఉన్న సంగమేశ్వర ఆలయాన్ని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. అయితే, ఈ సమయంలో ఏపీ, తెలంగాణ ప్రాంతాల మధ్య బోట్ల పంచాయితీతో ఇరు రాష్ట్రాల బోటు యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన బోట్లకు సరైన పత్రాలు లేవంటూ ఏపీ పోలీసులు వాళ్లకు అనుమతి నిరాకరిస్తే.. కృష్ణాలో నీళ్లు పెరిగాయని తెలంగాణ పోలీసులు ఏపీ వారిని అడ్డుకుంటున్నారు.వర్షాలు లేని సమయంలో నంద్యాల జిల్లాలోని సంగమేశ్వర ఆలయాన్ని దర్శించే అవకాశం దక్కుతుంది. కృష్ణా నది మధ్యలో ఉండే ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు ఎంతోమంది పర్యాటకులు ఇక్కడికి బోట్లలో వస్తుంటారు. అయితే ఈ ప్రాంతం ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో ఇరు రాష్ట్రాల బోటు యజమానులు అక్కడ పర్యాటకులను చేరవేస్తుంటారు. ఇప్పుడు ఇరు రాష్ట్రాల పోలీసులు ఒకరిపై మరొకరు ఆంక్షలు విధించడం చర్చనీయాంశంగా మారింది.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి మండలం సంగమేశ్వరం క్షేత్రం వద్ద కృష్ణానదిలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన సంగమేశ్వరం, సోమశిల మధ్య నిత్యం బోట్లు తిరుగుతుంటాయి. యాత్రికులను ఆ ప్రాంతాలకు చేరవేసినందుకు బోటు యజమానులు కొంత డబ్బు తీసుకుంటారు. అయితే, తెలంగాణ బోట్లకు సరైన పత్రాలు లేవంటూ ఏపీ పోలీసులు అనుమతించకపోవడంతో ఇప్పుడు పెద్ద సమస్య ఏర్పడింది.ఏపీ సరిహద్దు జలాల్లోకి తెలంగాణ బోట్లను అనుమతించకపోవడంతో తెలంగాణకు చెందిన బోట్ల యజమానులు కూడా ఏపీ బోట్లను తమ సరిహద్దుల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు. దాంతో మూడు రోజులుగా ఇరు రాష్ట్ర మధ్య బోట్ల పంచాయితీ నడుస్తోంది. పైన కురుస్తున్న వర్షాలకు కృష్ణా నదిలో నీరు పెరుగుతుందని అసలు బోట్లు తిప్పేందుకు అనుమతి లేదంటూ తెలంగాణ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.యాత్రికులు, పర్యాటకులు ఎక్కువగా వచ్చే ఈ సమయంలోనే బోట్ల యజమానులు నాలుగు రూపాయలు వస్తాయి. అలాంటిది ఈ సమయంలో ఇలాంటి బోట్లను నిలిపివేస్తే తామేం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ఏపీ, ఇటు తెలంగాణ ఇరు రాష్ట్రాల బోటు యజమానులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్తపల్లి మండలపరిధిలోని సంగమేశ్వరుని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి

# 21 ఏళ్ల లిమిట్ పై పెరుగుతున్న మద్దతు

హైదరాబాద్, ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోపరిమితి అంశం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త సంచలనాన్ని రేపింది. ఈ అంశంపై తెలంగాణ అసెంబ్లీలో త్వరలోనే ఒక అధికారిక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతలో ఆలోచనా పరిపక్వత పెరిగిందని, దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న యువత చట్టసభల్లో తమ వాయిస్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నది రేవంత్ రెడ్డి ప్రధాన వాదన. ఈ ప్రతిపాదనకు పార్టీల సరిహద్దులు దాటి మద్దతు లభించడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రేవంత్ రెడ్డి ఆలోచనను బహిరంగంగా ఆహ్వానించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి యువకుడికీ రాజ్యాంగం, సమాజంలో మార్పులు, ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే చైతన్యం ఉన్న 21 ఏళ్ల యువతకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాలు 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న విషయాన్ని కూడా నేతలు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా, త్వరలోనే 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా దీనిపై చర్చించి ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మనం, రాజ్యాంగపరంగా 21 ఏళ్లకు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదనే ప్రశ్నకు ఇప్పుడు బలం చేకూరుతోంది. అయితే, కేవలం డిజిటల్ చైతన్యం సరిపోతుందా లేదా రాజకీయ పరిణతి అనుభవంతోనే వస్తుందా అనే కోణంలో రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటేరియన్లు ఈ అంశాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు వయోపరిమితిని తగ్గించాలనే ఈ డిమాండ్ రాబోయే రోజుల్లో భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తొట్టెల బుట్టలకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్,బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధమైన పండుగలలో ఒకటి. ఈ పండుగలో అమ్మవారికి బోనం సమర్పించడం ఎంతో ముఖ్యమైన ఘట్టం. అయితే, ఈ ఉత్సవాల్లో తొట్టెల సమర్పణ కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగి ఉంది. భక్తులు తమ మొక్కులు నెరవేరాలని, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యం కోసం అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా, భక్తుల అభిరుచి మరియు మొక్కుల ప్రకారం, తొట్టెల పరిమాణం మారుతుంది. కొందరు చిన్న తొట్టెలను సమర్పిస్తుంటే, మరికొందరు భారీ, ప్రత్యేకంగా తయారు చేసిన తొట్టెలను సమర్పించడం బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఈ తొట్టెల తయారీకి సంబంధించిన కళ, కార్వాన్, పురానాపూల్ ప్రాంతాల్లోని కొన్ని కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారింది. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయ వృత్తిని నమ్ముకుని నేటికీ అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ తొట్టెలను వెదురు, రంగురంగుల కాగితాలు, అలంకరణ సామగ్రితో చేతిపనిగా రూపొందించడం జరుగుతుంది. ప్రతి ఏడాది, భక్తుల నుంచి ఈ తొట్టెలకు భారీ డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ కారణంగా, తొట్టెల ధరలు కూడా విభిన్నంగా ఉంటాయి. సాధారణ తొట్టెల ధరలు రూ.500 నుంచి ప్రారంభమవుతుండగా, భారీ బహుళ అంతస్తుల తొట్టెల ధరలు రూ.2 లక్షల వరకు చేరుకుంటున్నాయి. ఈ ధరలు, తయారీకి ఉపయోగించే సామగ్రి, అలంకరణ మరియు పరిమాణం ఆధారంగా మారుతుంటాయి. బోనాల ఉత్సవాల్లో తొట్టెల తయారీకి సంబంధించిన ఈ కళ, కేవలం ఆర్థిక వనరులే కాకుండా, సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి, యువతను ప్రోత్సహించడం, ఈ కళను నేర్పించడం అత్యంత అవసరం. ఈ విధంగా, భవిష్యత్తులో కూడా ఈ కళను కొనసాగించడానికి వీలు కల్పించవచ్చు. బోనాల ఉత్సవాలు, తెలంగాణ సంస్కృతిలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, ఈ ఉత్సవాల్లో తొట్టెల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మన సంప్రదాయాలను మరింత బలపరిచే అవకాశం ఉంది. ఈ ఉత్సవాల్లో, తొట్టెల తయారీకి సంబంధించిన కుటుంబాలు, తమ కళను ప్రదర్శించడానికి, తమ ఉత్పత్తులను విక్రయించడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాయి. ఈ సమయంలో, భక్తులు తమ ఇష్టానికి అనుగుణంగా తొట్టెలను ఎంచుకుంటారు. ఈ విధంగా, బోనాల ఉత్సవాలు, కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా, ఆర్థికంగా కూడా కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ ఉత్సవాలు, తెలంగాణలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచుతున్నాయి. ఈ ఉత్సవాల ద్వారా, మన సంప్రదాయాలను, కళలను, మరియు సంస్కృతిని పునరుద్ధరించడానికి, ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

# ఉప్పొంగిన కాగ్నానది

వికారాబాద్ ,ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు తాండూరు ప్రాంత ప్రజలకు ఊరటనిచ్చాయి. ఎండిపోయి వెలవెలబోయిన కాగ్నానది ఇప్పుడు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ నీటి ప్రవాహం రైతుల్లో కొత్త ఆశలను నింపగా... తాండూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనాన్ని అందించింది. మరోవైపు అక్రమ ఇసుక రవాణాకు కూడా తాత్కాలికంగా బ్రేక్ పడింది. .ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షాలతో కాగ్నానది పరవళ్లు తొక్కుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు ఇసుక మేటలతో కనిపించిన నది... ఇప్పుడు జలకళను సంతరించుకుంది. నదిలోకి భారీగా నీరు చేరడంతో పరివాహక ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టం మెరుగుపడుతుందని, రాబోయే సాగు సీజన్‌కు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక తాండూరు పట్టణ ప్రజలకు కూడా ఈ ప్రవాహం ఊరటనిచ్చింది. తాగునీటి వనరులకు నీరు చేరడంతో కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించనుంది. మరోవైపు కాగ్నానదిలో నీటి ఉధృతి పెరగడంతో అక్రమ ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రతిరోజూ ఇసుక కోసం నదిలోకి వచ్చే ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు నీటి ప్రవాహం కారణంగా వెనుదిరిగాయి.

# ఎన్‌టిఏ లోపాలే విద్యార్థులకు శాపాలు..

హైదరాబాద్,నీట్ పేపర్ లీకేజీ ప్రకంపనలు కార్చిచ్చులా చెలరేగిన తరువాత కేంద్ర ప్రభుత్వం మత్తు నిద్రనుంచి మేల్కొని రెండు ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) ప్రక్షాళనకు నిపుణుల కమిటీని నియమించింది. లీకేజీని అరికట్టే చట్టాన్ని మరింత కట్టుదిట్టం చేసింది. దేశంలో అత్యున్నత విద్యాసంస్థల అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలను నిర్వహించే బాధ్యత ఎన్‌టిఏదే. కానీ ఎన్‌టిఏ లోపాలమయం. సరైన పునాది లేని, సరిగ్గా పనిచేయని వ్యవస్థ. వ్యవస్థ మూలాలను సరిదిద్దకుండా కేవలం అప్పటికప్పుడు వచ్చే సమస్యలను సరిష్కరించడమే పనిగా ప్రభుత్వం గడుపుతోంది. 2024లో నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిన తరువాత డాక్టర్ కె. రాధాక్రిష్ణన్ కమిటీ ఎన్‌టిఏ పనితీరు లోపాలను గుర్తించి 101 సూచనలతో నివేదిక వెలువరించింది. ఆ నివేదిక ప్రకారం ఎన్‌టిఏలో సంస్కరణలు జరిగితే ఇప్పుడు నీట్ పరీక్ష లీకేజీకి అవకాశమే ఉండేది కాదు. కానీ ఆ నివేదికను కేవలం కాగితాలకే ప్రభుత్వం పరిమితం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వంటి వ్యవస్థే. డైరెక్టర్ జనరల్, ఇద్దరు అడిషనల్ డైరెక్టర్ జనరల్స్ ఆధ్వర్యంలో 10 క్రియాశీల విభాగాలు పనిచేస్తున్నాయి. ఇది సైబర్ సెక్యూరిటీ, సైకోమెట్రిక్స్, ఫోరెన్సిక్, వెయ్యి ప్రామాణిక పరీక్ష కేంద్రాలు, పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థుల గుర్తింపు నిర్ధారణకు, ముఖగుర్తింపు, వేలిముద్రల పరిశీలను, ఆధార్ ధ్రువీకరణ, తదితర ప్రక్రియలతో కూడిన బయోమెట్రిక్ ఆధారిత డిజిటల్ భద్రతా వ్యవస్థ. ఇన్ని హంగులున్నా వ్యవస్థాపరమైన సవాళ్లు అలాగే ఉన్నాయి. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినా 6 నుంచి 12 నెలల కాలమే పనిచేసే రిక్రూట్‌మెంట్స్, మొక్కుబడి వేతనాలు, ఇవన్నీ చూస్తే ప్రైవేట్ రంగంతో పోటీ పడలేని పరిస్థితి కనిపిస్తోంది. ఉద్యోగాల నియామకానికి శాసనసభ లేదా పార్లమెంట్ ఆమోదం తప్పనిసరి. ఎన్‌టిఏలో శాశ్వత ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను నియమించడం లేదు. కాంట్రాక్టు సిబ్బందిపై ఆధారపడుతున్నారు. డేటా అనాలిసిస్, ఇతర కీలకమైన పనులన్నీ అవుట్‌సోర్స్‌లోనే జరుగుతున్నాయి. రోజువారీ వ్యవహారాలను డిప్యుటేషన్ సిబ్బందే చూస్తున్నారు. దీనికి తోడు నీట్ 2027 వరకే గడువు విధించడం ఆందోళన కలిగించే అంశం. రాధాక్రిష్ణన్ ప్యానెల్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయవలసి వస్తే ఇప్పుడున్న వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు తగినట్టు అత్యంత ఆధునిక విధానాల వైపు సంస్కరించక తప్పదు. అమెరికాలో ఎంఎస్ లేదా పిహెచ్‌డి ప్రవేశాలకు గ్రాడ్యుయేట్ రికార్డు ఎగ్జామినేషన్ (జిఆర్ఇ) వంటి ప్రామాణిక ప్రవేశ పరీక్ష కీలక పాత్ర వహిస్తోంది. ఎన్‌టిఏ విషయంలో అలాంటి విధానమే ఉండాలని రాధాక్రిష్ణన్ కమిటీ చేసిన సిఫార్సుల్లో ఒకటి. పరీక్షల యంత్రాంగంలో నేషనల్ మెడికల్ కమిషన్, ఐఐటిలను క్రియాశీలకంగా కాకుండా కేవలం ప్రేక్షకులుగా చూడడాన్ని ప్యానెల్ గుర్తించింది. అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, మూల్యాంకన పరిశోధకులు, ఇప్పుడు నీట్ పరీక్ష నిర్వహణ లోపాలపై సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ పరీక్షలు దేనిని అంచనా వేయడానికి ఉద్దేశించబడ్డాయి? ప్రస్తుత అవసరాలకు తగినట్టు ఉన్నాయా? అన్న అనుమానాలు లేవదీస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ సమస్య పరిష్కారమైపోయినట్టు వ్యవహరిస్తోంది. పాతుకుపోయిన లోపాలను




సరిదిద్దడానికి బదులు కేవలం పైపైన కనిపించే సాంకేతిక సమస్యగా మాత్రమే చూసి సరిచేయాలనుకుంటోంది. జెఇఇ పరీక్ష సక్రమంగా నిర్వహిస్తుండడానికి ఐఐటి అధ్యాపకులే ప్రధాన కారణం. ఐఐటికి మంచిపేరు, పవిత్రత తమ సొంత బ్రాండ్‌తో ముడిపడి ఉన్నాయని భావిస్తుంటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలకు ప్రశ్నపత్రాలు తయారు చేసే వారికి ఐఐటి అధ్యాపకుల వలే పరీక్ష వ్యవస్థ పట్ల, బ్రాండ్ విలువపట్ల ఎలాంటి ప్రత్యేక నిబద్ధత, బాధ్యత లేదు. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లా కాకుండా నీట్ ప్రశ్నపత్రాలను వివిధ ప్రశ్నపత్రాల నిల్వల (క్వశ్చన్ బ్యాంక్స్) నుండి కంప్యూటర్ ప్రోగ్రాముల సాయంతో తయారు చేస్తున్నారు. మొన్న నీట్ పరీక్షల లీకేజీలో పేపర్ తయారు చేసిన వారే ప్రధాన నిందితులు కావడం గమనార్హం. దీనికి తోడు కోచింగ్ తరగతుల కేంద్రాలతో లావాదేవీలు మోసాలకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ విధానం ఎలా ఉందంటే విశ్వవిద్యాలయాలు లేదా విద్యావేత్తలతో ఎక్కువ సంబంధాలు నెరపుతున్నట్టు లేదు. అందుకనే పరిశోధకులు, విద్యావేత్తలు ఈ విషయంలో కలిసిరావడం లేదు. ప్రధాని మోడీ ప్రకటించిన దాని బట్టి టాస్క్‌ఫోర్స్ లక్ష్యం కేవలం నీట్ పరీక్షలనే కాదు, మొత్తం పరీక్షలన్నిటినీ నిర్వహించేలా బాధ్యతలు చేపట్టడమే. అలాంటప్పుడు సిబిఎస్ఇ మార్కింగ్ వైఫల్యం లాంటి పెద్ద గందరగోళానికి దారితీసే పరిస్థితి ఏర్పడుతుంది. స్వయం ప్రతిపత్తితో పనిచేయగల ఉన్నత నాణ్యతగల విద్యాసంస్థలను నిర్మించలేకపోవడం సమస్య. ఈ సమస్యలను పరిష్కరించడానికి లేదా చర్చించడానికి ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు కాలేదన్నది తెలుసుకోవాలి. దేశంలో అత్యున్నత స్థాయి పరీక్షలను నిర్వహించే సంస్థలు లేవని కాదు. ఐఐటిలు తమ ప్రవేశ పరీక్షలను అనేక దశాబ్దాలుగా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా నిర్వహించగలుగుతున్నారు. అలాగే యూనియన్ పబ్లిక్ సరీస్ కమిషన్ పరీక్షలకు ఏటా 35 లక్షల మంది అభ్యర్థులు హాజరవుతున్నా ఎలాంటి అక్రమాలు జరగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వీలైనంత త్వరగా రాధాక్రిష్ణన్ కమిటీ సిఫార్సులకు విలువ ఇచ్చి ఎన్‌టిఏ వ్యవస్థాపక సమగ్రతను కాపాడాలి. మనకు కమిటీలు, చట్టాలకు లోటు లేదు. మార్పులు చేసే దృఢ సంకల్పం అవసరం. ఆ విధంగా ప్రభుత్వం సంస్కరణల అమలులో తన సమర్థత నిరూపించుకోవాలి.

# పాలమూరు ఎత్తిపోతలు.. నెరవేరని ఏళ్ల కలలు!



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన చోదకశక్తులుగా నిలిచాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దశాబ్దాలుగా తీరని పాలమూరు దాహార్తి తీరుతుందని, వలసల జిల్లా అనే ముద్ర శాశ్వతంగా చెరిగిపోతుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు కోటిఆశలతో ఎదురుచూశారు. కానీ, స్వరాష్ట్రం సిద్ధించి పన్నెండేళ్లు గడిచినా ఉమ్మడి పాలమూరు పరిస్థితి 'ముందు నుయ్యి వెనుక గొయ్యి' అన్న చందంగానే ఉంది. తెలంగాణ సిద్ధించిన తర్వాత పాలకులు మారినా, పార్టీలు మారినా, మహబూబ్‌నగర్ జిల్లాపట్ల ప్రదర్శిస్తున్న అలసత్వం మాత్రం మారలేదు. జూరాల, భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, ప్రతిష్టాత్మక పాలమూరు- రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలు నేటికీ అరకొర పనులతో, అసంపూర్తి నిర్మాణాలతో వెక్కిరిస్తూనే ఉన్నాయి. ఫలితంగా పచ్చని పొలాలుగా మారాల్సిన పాలమూరు నేలలు నేటికీ ఎండిపోతూనే ఉన్నాయి. బతుకుదెరువుకోసం గ్రామాలు ఖాళీచేసి దుబాయ్, ముంబై, హైదరాబాద్‌లకు పొట్టచేతపట్టుకుని వలసవెళ్లే రైతులు, కూలీల గుండెకోతలింకా ఆగిపోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయకపోవడం, స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం జిల్లా ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోంది. ఉమ్మడి రాష్ట్ర కాలంలోనే సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న 72 జిఒ అమలును పాలకులు విస్మరించడం శోచనీయం. కృష్ణ, భీమా నదుల సంగమ ప్రాంతంలోని అనువైన స్థలం నుంచి రోజుకు ఐదు టిఎంసిల నీటిని లిఫ్ట్ చేసే విధంగా నూతన పథకానికి శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాగే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పనులు, దానికి సంబంధించిన కాలువలు, పంప్ హౌస్‌ల నిర్మాణాలను వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. దిండి లిఫ్ట్ కాలువ పేరుతో పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలి. నల్లగొండ జిల్లాకు అవసరమైన సాగు, తాగునీటిని నాగార్జునసాగర్- గొట్టిముక్కల లిఫ్ట్ ద్వారా సమకూర్చవచ్చనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, పాలమూరు హక్కులను హరించేలా వ్యూహాలు రచించడం సమంజసం కాదు. దీనికితోడు ఉల్పరా బ్యారేజ్, గోకారం, గొల్లపల్లి, చీరకపల్లి బ్యారేజీ రిజర్వాయర్ల నిర్మాణ ప్రతిపాదనలను నిలిపివేసి, మొదట ప్రారంభించిన ప్రాజెక్టులను కొలిక్కి తీసుకురావడంపై దృష్టి సారించాలి. పాలమూరు దాహార్తిని తీర్చే కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, వాటికి నికరజలాలను సాధించాలి. మూడేళ్లలోనే పూర్తి చేస్తామంటూ 105 జిఒతో 2015లో అత్యంత ఆర్భాటంగా పనులు ప్రారంభించిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పదేళ్లు దాటినా ఇంకా నత్తనడకన సాగడం పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం మాత్రమే కాకుండా, దీనికి జాతీయ హోదా సాధించేలా కేంద్రంపై ఒత్తిడి తేవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే భీమా ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్‌కు జూరాల నుంచే నీటిని తీసుకునేలా చర్యలు చేపట్టాలి. నికర జలాల కేటాయింపులు స్పష్టంగా ఉన్న ఆర్‌డిఎస్, జూరాల, భీమా-1, భీమా-2, కోయిల్ సాగర్ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా మిగిలిన పనులను తక్షణమే ముగించాలి. జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు చంద్రసాగర్ -అమ్రాబాద్ ఎత్తిపోతల పథకాలు, జూరాల- గట్టు ఎత్తిపోతల, వెల్టూరు- గొందిమల్ల బ్యారేజీ పనులను సత్వరం పూర్తి చేయాలి. బల్మూర్ మండల రైతాంగ ప్రయోజనాలను కాపాడటం కోసం రామగిరి రిజర్వాయర్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి. కృష్ణ, భీమా నదుల నీటి ఉమ్మడి వినియోగం కోసం కర్ణాటక ప్రభుత్వం తో చేపడుతున్న చర్చలు కొనసాగించాలి, మన వాటాను కాపాడుకునేందుకు సంప్రదింపులు జరుపుతూ ఉండాలి. కృష్ణ- భీమా నదుల సంగమ స్థానంలో ఒక బ్యారేజీని, కోల్పూరు సమీపంలో మరో బ్యారేజీని, భీమా నదిపై దౌల్తాబాద్ కాగ్నా నది నీటిని సద్వినియోగం చేసుకునేలా ఇంకో బ్యారేజీని నిర్మించడం ద్వారా తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి. అంతేకాకుండా తుంగభద్ర ఎడమ కాలువను తెలంగాణలోకి మరింత పొడిగించి జోగులాంబ గద్వాల జిల్లాకు నీటి భద్రత కల్పించాలి. దుందుభి నదిపై ఎగువ భాగం నుంచి వరుసగా బ్యారేజీలు నిర్మించడం ద్వారా లిఫ్ట్ నీటి వృథాను అరికట్టి, చుట్టుపక్కల భూములకు సమర్థవంతంగా సాగునీరు అందించవచ్చు. ఇక ప్రాజెక్టుల నిర్మాణంలో తమ సమస్తాన్ని త్యాగం చేసిన భూ నిర్వాసితులపట్ల ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ప్రస్తుతం ఉన్న భూమి మార్కెట్ ధరలకు అనుగుణంగా వారికి న్యాయమైన పరిహారాన్ని చెల్లించాలి. వీటన్నింటికీ మించి కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు రావలసిన చట్టబద్ధమైన వాటాను సాధించుకోవడానికి కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా పోరాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఆంధ్రప్రదేశ్ సాగిస్తున్న అక్రమ జలదోపిడీని ఏమాత్రం ఉపేక్షించకుండా, కఠినంగా వ్యవహరించాలి. అదే సమయంలో అంతర్రాష్ట్ర నదుల అనుసంధానంలో భాగంగా ముందుకు తెస్తున్న గోదావరి -కావేరి అనుసంధాన ప్రతిపాదనలను నిరసించాలి. తెలంగాణ నీటి హక్కులకు విఘాతం కలిగించే ఏ ప్రాజెక్టైనా, అది పొరుగు రాష్ట్రానిదైనా లేదా కేంద్రానిదైనా గళమెత్తక తప్పదు. పన్నెండేళ్ల స్వరాష్ట్ర పాలనలోనూ పాలమూరు ప్రజలు ఇంకా వలసల బాట పడుతుండటం, ప్రాజెక్టుల దాహార్తి తీరకపోవడం పాలకుల ప్రాధాన్యతలలోని లోపాలను ఎత్తిచూపుతోంది. నదుల పక్కనే ఉన్నా చుక్క నీటికి అల్లాడే పరిస్థితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పోవాలంటే ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనల స్థాయి నుంచి కార్యాచరణ వైపు అడుగులు వేయాలి. ప్రాజెక్టులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేసి, ప్రతి ఎకరానికీ సాగునీరు అందించినప్పుడే పాలమూరు రైతాంగానికి స్వరాష్ట్ర ప్రయోజనాలు సిద్ధించినట్లవుతుంది.

## మహిళల స్వీరరక్షణకు మార్షల్ ఆర్ట్స్

హైదరాబాద్,మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవటం వల్ల మహిళల స్వీయ రక్షణకు తోడ్పాటు ఉంటుందని ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. ఈ రోజు కూకట్పల్లి వివేకానంద నగర్ లోని టైకా మార్షియల్ ఆర్ట్స్ అకాడమిలో సెప్టెంబర్ 5వ ,6వ తేదీలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 కి సంబంధించి బ్రోచర్ తో పాటు కప్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టైకా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ పి అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ ... ఈ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో దేశం నుండి 10 రాష్ట్రాలకు చెందిన వారు పాల్గొంటున్నారని అన్నారు. ఆగస్టు 20వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 5,6 వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ప్రవీణ్ కుమార్, సినీ నటుడు డాక్టర్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు మెడల్స్ అందజేస్తారని అన్నారు.

# ఎర్రమిర్చికి ఊహించని ధర

గుంటూరు,మిర్చి పంటను సాగు చేయడం కత్తి మీద సామే. ఏ మాత్రం తేడా వచ్చినా పంటంతా తెగుళ్లే. ఒకవేళ తెగుళ్ల నుంచి కాపాడుకున్నా నాణ్యమైన దిగుబడి రాదు. సరే ఆ వచ్చిన పంటకు గిట్టుబాటు ధర కూడా ఉండదు. దళారులు ఎంత చెప్తే అంతకి ఇచ్చి వెళ్తుంటారు. కానీ ఇక్కడో రైతు బయ్యర్లకే దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. నెంబర్ వన్ నాటు రకాన్ని సాగు చేసి ఎర్రబంగారంలా మెరిసే మిర్చిని సాగు చేశాడు. రూ. 32 వేలు పలికినా ఇవ్వకుండా రూ. 40 వేల గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశిస్తున్నాడు. రైతు వేసిన పంట ఊహించిన దాని కంటే ఎక్కువ ధర పలికిందంటే ఆ రైతు పంట పండినట్టే. ఇక్కడ కూడా ఓ రైతు ఎర్రబంగారం సాగు చేశాడు. గుంటూరు మిర్చి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. మిర్చే కాదు ధర కూడా ఘాటెక్కింది. టాప్ క్వాలిటీ రావడంతో దళారులు ఆ పంట కోసం ఎగబడుతున్నారు. క్వింటాకు రూ. 32 వేలు ఇస్తామని ముందుకొస్తున్నా.. ఇంకాస్త ఎక్కువ ధర పలుకుతుందన్న ధీమాతో ఆ రైతు విక్రయించడం లేదు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలేనికి చెందిన రైతు చిట్టినేని అమర్‌నాథ్ నాటు రకం సూపర్ 10 డీలక్స్ మిర్చిని నాలుగు ఎకరాల్లో సాగు చేశాడు. ఎకరాకు 20 క్వింటాళ్ల చొప్పున 80 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో తొలి కాపు రాగా.. ధర పెద్దగా లేకపోవడంతో కోల్డ్‌స్టోరేజ్‌లో పంటను నిల్వ చేశాడు. ఇటీవల కొద్ది కాలంగా గుంటూరు మిర్చి యార్డ్‌లో ధరలు రైతులకు అనుకూలంగా ఉండటంతో తన పంటను విక్రయించేందుకు అమర్‌నాథ్ మూడు లాట్ల శాంపిల్స్‌ను తీసుకొచ్చాడు. యార్డులోని శ్రీ కృష్ణవేణి చిల్లీస్ దిగుమతి షాపు వద్దకు తీసుకురావడంతో ఎర్రగా నిగనిగలాడుతున్న ఆ టాప్ క్వాలిటీ మిరపకాయలను చూసి ఎగుమతిదారులు ఆశ్చర్యపోయారు. దాంతో ఆ మిర్చిన కొనేందుకు చాలా మంది ఆసక్తిచూపారు. మిర్చి క్వింటా ధర రూ. 25 వేల వరకే ఉండేది.. అలాంటిది క్వాలిటీ మిర్చికి తోడు పోటీ కూడా పెరగడంతో రికార్డు స్థాయిలో రూ. 32 వేల వరకు వేలం వెళ్లింది. అయితే, రూ. 40 వేలకు అమ్మాలన్న ఉద్దేశంలో రైతు అమర్‌నాథ్ ఉన్నాడు. దాంతో వంద టిక్కీల మిర్చి యార్డులోనే ఉంది. తాను అనుకున్న ధర వచ్చిన తర్వాతే విక్రయించాలని రైతు ఉన్నాడు. పంటకు తెగులు సోకినా తగిన సంరక్షణ చర్యలు తీసుకుని క్వాలిటీ ఏ మాత్రం దెబ్బతినకుండా సాగు చేశాడని.. అందుకే ఈ స్థాయిలో మిర్చి రికార్డు ధర పలికింది అంటూ గుంటూరు ఏఎంసీ వర్గాలు అంటున్నాయి.

# 17 నుంచి భోగాపురం కమర్షియల్ సేవలు

విజయనగరం, భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవాన్ని ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, కూటమి నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ విమానాశ్రయం ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి, పర్యాటకం, పారిశ్రామిక రంగాలకు కీలకంగా మారనుందని అధికారులు చెబుతున్నారు. ప్రారంభోత్సవంలో గిరిజన కళాకారుల ప్రత్యేక ప్రదర్శన ద్వారా గిన్నిస్ రికార్డు సాధించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, శ్రీకాకుళం జిల్లాలోని ప్రజలు కూడా భోగాపురం విమానాశ్రయం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు సజావుగా సాగాలని కోరుతూ అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సౌర హోమం, అష్ట దిగ్పాలకుల ఆవాహన, నవగ్రహ ఆవాహన వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఆగస్టు 17 నుంచి విశాఖపట్నం విమానాశ్రయం నుంచి షెడ్యూల్డ్ కమర్షియల్ విమానాల రాకపోకలు నిలిపివేయనున్నారు. ఈ నిర్ణయం 30 ఏళ్ల కాలానికి వర్తిస్తుందని పేర్కొంది. అయితే జాతీయ అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపు ఉంటుందని తెలిపింది. విశాఖ విమానాశ్రయం నుంచి భారత వాయుసేన, సాయుధ దళాలు, పోలీసు విభాగాలకు చెందిన విమానాలు, ప్రభుత్వ అతిథుల విమానాలు, వీఐపీ, లీజ్ విమానాలు కొనసాగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. నాన్‌షెడ్యూల్డ్ వాణిజ్య కార్యకలాపాలకు కూడా అనుమతి ఉంటుందని వెల్లడించింది. ప్రస్తుతం విశాఖపట్నం విమానాశ్రయానికి ఉన్న అంతర్జాతీయ ట్రావెల్ కోడ్ 'ఒజి'ను ఆగస్టు 17 నుంచి భోగాపురం విమానాశ్రయానికి బదిలీ చేయనున్నారు. అలాగే భోగాపురం విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా అధికారిక గుర్తింపు లభించింది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్రం విడుదల చేసింది. జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో నిర్మిస్తున్న ఈ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని 2024 సెప్టెంబర్‌లో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తాజాగా కేంద్రం ఆ నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించింది. దీంతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుంది.

# అభిజిత్ పెళ్లి చేసుకుంటమంటూ మహిళలు క్యూ

న్యూఢిల్లీ,నీట్ యుజీ ప్రశ్నాపత్రం లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంతోకాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేరు దేశం మొత్తం మార్మోగిపోతోంది. దీంతో అతడితో పెళ్లి కోసం చాలా మంది అమ్మాయిలు క్యూకడుతున్నారు. స్వయంగా ఈ విషయాన్ని ఆయన తల్లి వెల్లడించారు. ఆందోళనల తర్వాత తమ కుమారుడికి వస్తున్న మ్యారేజ్ ప్రపోజల్స్ మరింత పెరిగాయని అభిజీత్ తల్లి అనితా దీప్కే తెలిపారు. తన కుమారుడు ఇంటికి వచ్చాక వివాహ విషయమై మాట్లాడి, తుది నిర్ణయం అతడికే వదిలిపెడతామని ఆమె చెప్పారు. గత రెండేళ్ల నుంచి తన కుమారుడికి పెళ్లి ప్రతిపాదనలు వస్తున్నాయి కానీ, అతడి చదువు పూర్తయి ఆర్థికంగా స్థిరపడే వరకూ చేసుకోనని చెప్పాడని అన్నారు.'మా అబ్బాయికి కొంతకాలంగా పెళ్లి సంబంధాలు వస్తూనే ఉన్నాయి. గత రెండేళ్లుగా చాలా మంది వచ్చి అడుగుతున్నారు.. కానీ, చదువు పూర్తి చేసి, ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని చెప్పాడు" అని అనిత దీప్కే పేర్కొన్నారు. నీట్ వ్యతిరేక ఆందోళనల సమయంలో టైఫాయిడ్ బారినపడినా.. అభిజీత్ దీప్కే మాత్రం ఫ్లూయిడ్స్ ఎక్కించుకుని ఉద్యమాన్ని నడిపించారు. ప్రస్తుతం టైఫాయిడ్ నుంచి అతడు కోలుకుంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ విద్యార్థులు ఇప్పటికీ పోలీసుల వేధింపులను ఎదుర్కొంటున్నారని దీప్కే ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆరోపించారు. ఈ వేధింపులు కొనసాగితే తిరిగి మేము వీధుల్లోకి వస్తామని ఆయన హెచ్చరించారు. "విద్యార్థులపై పోలీసుల వేధింపులు కొనసాగితే, కాక్రోచ్ జనతా పార్టీ త్వరలో భారీ శాంతియుత నిరసనతో స్పందిస్తుంది.. ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకోవడం, వారిపై వేధింపులు ఆపాలి" అని దీప్కే స్పష్టం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, నిరసనకారులపై ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, ప్రతీకార చర్యలకు పాల్పడబోమని, పరీక్షా సంస్కరణలను పరిశీలిస్తామనే హామీ సహా తమ కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో శనివారంజంతర్ మంతర్

# నల్గొండలో కోమటి వర్గానిదే పై చేయి...

నల్గొండ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షుల మార్పు అంశం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా నల్గొండ డీసీసీ పీఠంపై జరుగుతున్న పోరు అధికార పార్టీలో అంతర్గత కుమ్ములాటలను బట్టబయలు చేస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు పున్నా కైలాష్ నేతను పదవి నుంచి తొలగించాలనే ప్రతిపాదన తీవ్ర దుమారానికి దారితీసింది. కోమటిరెడ్డి సోదరులు మొదటి నుంచి ఈయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రోటోకోల్ వివాదం తలెత్తడం, స్థానిక కేడర్ మధ్య విభజన స్పష్టంగా కనిపించడం పార్టీలో చర్చనీయాంశమైంది. ఒకవైపు అధినేత అండదండలు ఉన్నప్పటికీ, సొంత జిల్లా మంత్రుల ఒత్తిడి కారణంగా ఈ మార్పు వ్యవహారం అత్యంత సున్నితమైన రాజకీయ అంశంగా మారింది. ఈ పరిణామం కేవలం ఒక పదవికి సంబంధించినది కాకుండా, పార్టీలో ఎవరి ఆధిపత్యం చెల్లుబాటు అవుతుందనే దానికి నిదర్శనంగా మారింది. ఒకవేళ పున్నాపై వేటు పడితే, అది సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి ఎదురుదెబ్బగా భావించాల్సి వస్తుంది. కోమటిరెడ్డి బ్రదర్స్ పట్టు నెగ్గితే, అది ప్రత్యర్థి శిబిరానికి స్పష్టమైన రాజకీయ సంకేతాలను పంపుతుంది. ముఖ్యమంత్రి పూర్తి మద్దతు ఇస్తున్నప్పటికీ, మంత్రివర్గంలో చక్రం తిప్పుతున్న బలమైన మంత్రుల ఒత్తిడిని అధిగమించడం నాయకత్వానికి కత్తిమీద సాములా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయ సమీకరణాలు ఎప్పుడూ అత్యంత కీలకమైనవే కాబట్టి, ఇక్కడ తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర స్థాయిపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఈ వివాదంలో అత్యంత కీలకమైన అంశం సామాజిక సమీకరణాలు కావడం గమనార్హం. పున్నా కైలాష్ నేత బీసీ వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు కావడం పార్టీకి ఇప్పుడు పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం ఇప్పటికే కుల గణనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో, బీసీ నేతను పదవి నుంచి తప్పించడం తీవ్ర విమర్శలకు దారితీసే ప్రమాదం ఉంది. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో ఇలాంటి నిర్ణయం తీసుకుంటే, ప్రతిపక్షాలకు బలమైన అస్త్రం దొరికినట్లే అవుతుంది. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తోందనే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశం లేకపోలేదు. సామాజిక న్యాయం నినాదానికి తూట్లు పడుతున్నాయనే విమర్శలు రాకుండా ఉండేందుకు పార్టీ



పెద్దలు ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్గపోరు తీవ్ర రూపం దాల్చడం, బీసీ వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం పొంచి ఉండటంతో కాంగ్రెస్ హైకమాండ్ తల పట్టుకుంటోంది. ఒకవైపు మంత్రుల పట్టుదల, మరోవైపు ఎన్నికల సమయాన సామాజిక సమీకరణాలు దెబ్బతింటాయనే ఆందోళన పార్టీలో గుబులు పుట్టిస్తున్నాయి. ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు పార్టీకి నష్టం చేకూరుస్తాయని అనుభవజ్ఞులైన నేతలు హెచ్చరిస్తున్నారు. సరిగ్గా ఎన్నికల వేళ అసమ్మతి రాగాలు పెరిగితే అది నష్టాన్ని కలిగిస్తుంది. వివాదాలను సద్దుమణిగిస్తూ, అందరినీ కలుపుకెళ్లే వ్యూహరచన చేయడంలో అధిష్టానం విఫలమైతే, అది ప్రత్యర్థులకు రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుంది. ఈ సంక్షష్ట పరిస్థితిని పార్టీ పెద్దలు ఎలా చక్కదిద్దుతారనేది అత్యంత ఆసక్తికరంగా మారింది. మొత్తంగా చూస్తే, తెలంగాణ కాంగ్రెస్‌లో డీసీసీల మార్పు కత్తిమీద సాములా మారింది. ఒకవైపు సొంత పార్టీ మంత్రుల ఒత్తిడి, మరోవైపు సామాజిక వర్గాల అసంతృప్తి మధ్య అధిష్టానం సతమతమవుతోంది. ఈ వివాదానికి త్వరలోనే తెరపడకపోతే, అది రాబోయే ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. పార్టీ శ్రేణుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించి, ఐక్యతను సాధించడంలో నాయకత్వం సఫలమవుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి. ఏ నిర్ణయం తీసుకున్నా అది పార్టీ భవిష్యత్తును శాసించేదిగా ఉండనుంది. రాజకీయ విశ్లేషకులు ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

# 3 ఏళ్లలో 30 మండలి ఖాళీలు




గుంటూరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయం ప్రస్తుతం శాసనమండలి నామినేటెడ్ స్థానాల చుట్టూ తిరుగుతోంది. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం తెలుగుదేశం పార్టీలో దాదాపు ఇరవై మందికి పైగా సీనియర్ నేతలు తీవ్రంగా పోటీ పడుతుండటం అమరావతి వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ప్రస్తుతం ఖాళీ అయిన రెండు స్థానాల కోసమే క్యూలో నిలబడి అసంతృప్తికి లోనుకావాల్సిన అవసరం లేదని, కాస్త ఓపిక పడితే ఆశావహులందరికీ పదవులు దక్కడం ఖాయమని సమగ్ర గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. శాసనసభలో కూటమికి ఉన్న తిరుగులేని 164 స్థానాల బలం ఆధారంగా రాబోయే మూడేళ్లలో మండలి మాత్రమే కాకుండా పార్లమెంట్ ఎగువ సభ అయిన రాజ్యసభ సీట్లు కూడా ఏకపక్షంగా కూటమి ఖాతాలోనే పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలోని మొత్తం 58 స్థానాలు ఉన్నాయి. 2026 నుంచి మార్చి 2029 నాటికి సుమారు 30కి పైగా సభ్యుల పదవీ కాలం ముగియనుంది. ఇందులో ఎమ్మెల్యే కోటా, స్థానిక సంస్థల కోటా, గవర్నర్ నామినేటెడ్, ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలు ఉన్నాయి. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఖాతాలో పడిన స్థానాలన్నీ వరుసగా ఖాళీ అవుతూ వస్తున్నాయి. అసెంబ్లీలో ప్రతిపక్షానికి కనీస బలం కూడా లేకపోవడంతో, త్వరలో ఖాళీ కాబోయే ప్రతి ఒక్క సీటూ పోటీయే లేకుండా ఏకగ్రీవంగా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి.

ముఖ్యంగా 2026 నుంచి 2027 చివరి నాటికి గవర్నర్ నామినేటెడ్ కోటాలో 6 సీట్లు, ఎమ్మెల్యే కోటాలో దాదాపు 7 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. దీనికి తోడు స్థానిక సంస్థల కోటాలో కూడా 10 స్థానాల గడువు ముగియనుంది. అప్పటికి స్థానిక ఎన్నికలు అయిపోతాయి. సహజంగానే అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సంపూర్ణ ఆధిక్యంతో ఎమ్మెల్యే కోటాలోని స్థానాలన్నీ కూటమికే దక్కుతాయి. మెజారిటీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూటమి వైపు మొగ్గు చూపడం లేదా ఖాళీలు ఏర్పడటంతో ఆయా జిల్లాల్లో కూటమి అభ్యర్థుల విజయం సునాయాసంగా మారనుంది. 2029 మార్చి నాటికి ఎమ్మెల్యే కోటాలో మరో 7 స్థానాలు ఖాళీ కానుండటంతో పాటు, పట్టభద్రుల. ఉపాధ్యాయుల స్థానాల గడువు కూడా పూర్తికానుంది. పట్టభద్రుల స్థానాల్లో ఇప్పటికే కూటమికి విపరీతమైన ఆమోదయోగ్యత ఉందని గత ఫలితాలు నిరూపించాయి. దీనివల్ల నాటి ఎన్నికల నాటికి శాసనమండలిలో వైఎస్ఆర్‌సీపీ ప్రాతినిధ్యం దాదాపు శూన్యానికి చేరుకుని, మండలిలో ఎన్డీయే కూటమికి తిరుగులేని సంపూర్ణ మెజార్టీ లభిస్తుంది. కేవలం శాసనమండలి మాత్రమే కాదు, ఢిల్లీలోని రాజ్యసభ సీట్ల సమీకరణలు కూడా కూటమికి అత్యంత సానుకూలంగా మారాయి. ఎంపీల పదవీకాల ముగింపు క్రమంలో 2028లో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలు నూరు శాతం కూటమి ఖాతాలోనే పడనున్నాయి. కేంద్రంలోనూ ఎన్డీయే భాగస్వామిగా ఉన్న టీడీపీ-జనసేనలకు ఈ రాజ్యసభ స్థానాలు దక్కడం వల్ల జాతీయ రాజకీయాల్లోనూ కూటమి నేతల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం మరింత పెరగనుంది. ఈ పరిణామాలన్నింటినీ విశ్లేషిస్తే, ప్రస్తుతం గవర్నర్ కోటాలోని రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం టీడీపీ అగ్రనేతలపై ఒత్తిడి తేవడం లేదా నిరాశకు గురికావడం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో దాదాపు 30కి పైగా ఎమ్మెల్సీ స్థానాలు, 4 రాజ్యసభ స్థానాలు అందుబాటులోకి రానున్నందున.. పార్టీ కోసం పనిచేసిన సీనియర్లు, సామాజిక సమీకరణల్లో వెనుకబడిన నాయకులు, ఎన్నికల్లో త్యాగాలు చేసిన అభ్యర్థులకు విడతల వారీగా పదవులు అప్పగించేందుకు చంద్రబాబు వద్ద స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని చెబుతున్నారు. పార్టీ శ్రేణులు ఓపిక పడితే ప్రతి అర్హులైన నాయకుడికీ తగిన గుర్తింపు లభించడం ఖాయమని అంటున్నారు.

# పక్కా వ్యూహాలతో టీపీసీసీ...



హైదరాబాద్, తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ముందస్తు వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలు వేడెక్కుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పన్నుతున్న రాజకీయ వ్యూహాలను, కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సిద్ధమైంది. రాష్ట్రంలో రాజకీయ ఆధిపత్యం కోసం సాగుతున్న పోరులో బీజేపీ అవలంబిస్తున్న తీరును గమనించిన కాంగ్రెస్ నాయకత్వం, దాన్ని క్షేత్రస్థాయిలోనే ఎదుర్కొనేందుకు సమరశంఖం పూరించింది. ఇందులో భాగంగానే, న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సమన్వయ కమిటీ అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించింది. పీసీసీ సమన్వయ కమిటీ ఏర్పాటైన సుమారు నాలుగు నెలల తర్వాత మొదటిసారి జరిగిన ఈ భేటీ రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో జరిగిన ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, వంశీచంద్ తదితర అగ్రనేతలు పాల్గొన్నారు. దాదాపు గంటన్నరకు పైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా ఓటర్ల నమోదు, ఎస్ఐఆర్, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఈ ఓట్ల తొలగింపు కుట్రను ఏకగ్రీవంగా తిప్పికొట్టాలని కమిటీ నిర్ణయించింది. ప్రస్తుతం ఈ సవరణ ప్రక్రియ రాష్ట్రంలో 50 నుండి 60 శాతం మేర పూర్తయిందని, రాబోయే రెండు మూడు రోజుల్లో మొదటి దశ పూర్తిగా ముగియనుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన ఏ ఒక్క పౌరుడూ ఓటు హక్కును కోల్పోకుండా చూసేందుకు క్షేత్రస్థాయిలో ఉన్న 36 వేల మంది బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. నాఖీ ప్రక్రియ ముగిసే వరకు పార్టీ ముఖ్య నేతలు, డిసిసిలు, మండల స్థాయి నాయకులు ఎలాంటి ఇతర పనులూ పెట్టుకోకుండా పూర్తిస్థాయిలో దీనిపైనే దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలో మందకొడిగా వ్యవహరించిన కొందరు పార్టీ ఇన్చార్జులు, ఎమ్మెల్యేలు, బీఎల్ఏల తీరుపై సమావేశంలో మీనాక్షి నటరాజన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. నిర్లక్ష్యం వహించే వారిపై రివ్యూ జరిపి, పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం కాంగ్రెస్ కఠిన వైఖరికి నిదర్శనం. పార్టీ యంత్రాంగం- ప్రభుత్వం మధ్య మెరుగైన సమన్వయం సాధించడం కోసం ప్రతి రెండు నెలలకోసారి పీసీసీ సమన్వయ కమిటీ భేటీ కావాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాబోయే ఖమ్మం-వరంగల్-నల్గొండ, హైదరాబాద్-రంగారెడ్డి -మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ రెండు స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జిల్లాల ఇన్చార్జిలు, జిల్లా పీసీసీలతో కూడిన ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి నివేదికల ఆధారంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. మొత్తానికి, ఓటర్ల జాబితా పరిరక్షణ నుండి ఎన్నికల వ్యూహాల వరకు కాంగ్రెస్ వేస్తున్న ఈ అడుగులు రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ దూకుడుకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయనున్నాయని స్పష్టమవుతోంది.

# డిఫెన్స్ లో మోడీ....

నూఢిల్లీ, కేంద్రంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల జెన్ జీ ఆందోళనను ఆసరా చేసుకుని రాహుల్ కేంద్రంపై విరుచుకు పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మ్యాగ్జిమం ప్రెషర్ వ్యూహాన్ని రెడీ చేసుకున్నారు. జెన్-జీ విద్యార్థుల నిరసనల తీవ్రతకు, ప్రతిపక్షాల వరుస ఆందోళనలకు లొంగి కేంద్రం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయించారు. ప్రధాని మోదీ హయాంలో కేంద్రం ఇంతటి తీవ్ర ఆత్మరక్షణ ధోరణిలోకి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పరిణామాన్ని తమకు లభించిన అతిపెద్ద విజయంగా భావిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ద్వయం.. ఇప్పుడు తమ దాడులను నేరుగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపైకి మళ్లించారు పార్లమెంట్ లోపల, బయట రాహుల్ గాంధీ తీవ్రమైన ఆరోపణలు గుప్పిస్తూ రాజకీయ వేడిని పెంచారు. విద్యార్థుల ఆందోళనలపై పోలీసుల చర్యలను ప్రస్తావి విద్యార్థుల శరీరంపైకి పెల్లెట్లు, బుల్లెట్లు వేయించింది అమిత్ షానే అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సభలో మాట్లాడేందుకు పూర్తి అవకాశం ఇవ్వలేదని ఆరోపిస్తూ బయటకు వచ్చి విలేకరుల సమావేశం పెట్టి, జెన్-జీ తరాన్ని రెచ్చగొట్టేలా నేరుగా హోంమంత్రినే టార్గెట్ చేయడం ప్రతిపక్షం మార్చుకున్న దూకుడు వైఖరికి నిదర్శనం. సభలో ప్రియాంక గాంధీ సైతం ఇదే తరహా దూకుడును ప్రదర్శిస్తుండటంతో.. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ఎటాక్ మోడ్‌లోకి వెళ్లగా, అధికార పక్షం కౌంటర్ ఇచ్చుకోవడానికి కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో వైపు ప్రధాన్‌ను మార్చేసినట్లుగా ప్రధానిని మార్చేస్తామని కాక్రోచ్ పార్టీ ప్రెసిడెంట్ దీప్కే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇన్‌ఫ్లుయన్సర్‌గా మారాలని మాట్లాడుతున్నారు. వారి వెనుక ఆమ్ ఆద్మీ వంటి పార్టీలు ఉన్నాయి. ఆ విషయం బహిరంగంగా చెప్పుకోవడం లేదు. బీజేపీకి తెలుసు. కానీ ఇలాంటి వారికి బలం ఇచ్చింది బీజేపీ డిఫెన్సివ్ ధోరణినే. అందుకే భరించక తప్పడం లేదు. దశాబ్దాలుగా ఎలక్షన్ మెషినరీని, పార్లమెంటరీ వ్యూహాలను శాసిస్తున్న బీజేపీ, మోదీ-షా ద్వయం ఈ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు స్వంత శైలిలో కౌంటర్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన పెల్లెట్ ప్రయోగం ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని,



పార్లమెంట్ వేదికగా క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జితేంద్ర సింగ్‌లు సభలో తీవ్రంగా నిలదీశారు. రూల్ బుక్ ఆధారంగా స్పీకర్ చేత ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేలా చేయడంలో సఫలమయ్యారు. డిఫెన్సివ్‌గా కనిపిస్తూనే, మరోవైపు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్ వంటి జాతీయ భద్రతా బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకుంటూ.. తాము నేషనల్ సెక్యూరిటీ విషయంలో రాజీపడేదే లేదని, ఓటు బ్యాంక్ రాజకీయాలకు లొంగబోమని తమ శ్రేణులకు సంకేతాలు ఇస్తున్నారు. రాహుల్ గాంధీ విద్యార్థులను, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ దేశంలో అశాంతిని రేపుతున్నారని, ఆర్ఎస్ఎస్ , విద్యావ్యవస్థపై బురద జల్లుతున్నారని బీజేపీ మీడియా విభాగాలు విస్తృత ప్రచారం మొదలుపెట్టాయి. కానీ ఇవన్నీ అంతగా ప్రజల్లోకి వెళ్లడం లేదు. అత్యధిక సీట్లతో తిరుగులేని బలంతో ఉన్నప్పటికీ.. జెన్ జీ యువత ఆలోచనలు, వీధి పోరాటాలు , రాహుల్ గాంధీ దూకుడు ఈ సరికొత్త సవాలును తిప్పికొట్టడం బీజేపీకి అంత తేలికైన విషయమేమీ కాదు. ప్రభుత్వం బడ్జెట్, బిల్లుల ఆమోదంపై దృష్టి పెట్టినప్పటికీ.. మీడియా, సోషల్ మీడియా నెరేటివ్ యుద్ధంలో రాహుల్ పెంచుతున్న వేడిని బీజేపీ ఎంతవరకు అదుపు చేయగలుగుతుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది

# ఒక వైపు రాయలసీమ... మరో వైపు ఉత్తరాంధ్ర...



విజయవాడ ,ప్రాంతీయ సెంటిమెంట్లను రగిల్చి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం ప్రజాస్వామ్యంలో కొత్తేమీ కాదు. అయితే, ఒకే రాజకీయాధికారం కోసం ఒకే పార్టీ ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో భిన్నమైన, వివాదాస్పదమైన డిమాండ్లను తెరపైకి తెచ్చే వ్యూహాలు అరుదుగా కనిపిస్తాయి. వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం అమలు చేస్తున్నట్లుగా భావిస్తున్న వ్యూహం సరిగ్గా ఈ తరహాకే చెందినది. ఒకవైపు రాయలసీమ అన్యాయం పేరుతో ప్రత్యేక రాష్ట్ర హోదా అనే నినాదాలను సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతల ద్వారా ప్రోత్సహిస్తూ, మరోవైపు ఉత్తరాంధ్రలో ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్ నేతలతో ప్రత్యేక ఉత్తరాంధ్ర సెంటిమెంట్‌ను రగిలించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల వాస్తవ అవసరాలు, వారి ఆలోచనా ధోరణితో సంబంధం లేకుండా కేవలం సొంత మీడియా, సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల ద్వారా తమ అభిప్రాయాలను ప్రజలపై రుద్దవచ్చన్న ధీమా ఈ తరహా వ్యూహాలకు మూలధనం. సమాజంలో ప్రాంతీయ అసమానతలు ఉన్నప్పుడు వాటిని పరిష్కరించే సమగ్ర ప్రణాళికలు రూపొందించడం బాధ్యతాయుతమైన రాజకీయం అవుతుంది. కానీ, ప్రాంతాల మధ్య వైషమ్యాలను రగిల్చడం పొలిటికల్ ప్రాక్సీ డ్రామాను తలపిస్తోంది. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేస్తే తమకు రాజకీయంగా మేలు అనుకుంటున్నారు. ఈ తరహా ప్రాంతీయ విద్వేష వ్యూహం రాజకీయంగా తగలబెట్టేలా మారే ముప్పు ఎక్కువ. 2019-2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల ప్రయోగం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పరిపాలనా వికేంద్రీకరణ అనే ఆకర్షణీయమైన పదబంధం వెనుక అమరావతి, విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాల మధ్య ప్రాంతీయ విభజనలను రగిల్చారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ఫలితంగా, ఏ ఒక్క ప్రాంతంలోనూ వైఎస్సార్‌సీపీకి స్పష్టమైన విశ్వసనీయత దక్కకపోగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. ఒకసారి దెబ్బతిన్న వ్యూహాన్నే మళ్లీ కొత్త సీసాలో పాత మద్యంలా మార్చి ప్రయోగించడం పార్టీ భవిష్యత్తుకే ప్రమాదకరం. తమపై తామే పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకోవడం లాంటి ఈ తీరు వల్ల గతంలో వచ్చిన చేదు అనుభవాల నుంచి నాయకత్వం పాఠాలు నేర్చుకోలేదనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. మూడు రాజధానుల అంశంపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇప్పటికే రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లగా, ఇప్పుడు మళ్లీ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ఉద్యమాల పేరుతో ప్రాంతీయ కార్డ్‌ను ఉపయోగిస్తే మిగిలిన కొద్దిపాటి రాజకీయ స్థానం కూడా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు ఓటర్లు వైరల్ కంటెంట్‌కే పరిమితం కావడం లేదు.. గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకునే వ్యూహాలు సుదీర్ఘకాలంలో వికటిస్తాయి. సెంటిమెంట్ రాజకీయాల కంటే అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలకే ప్రజలు ప్రాధాన్యమిస్తున్న తరుణంలో, ప్రాంతాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించే విధానం వైఎస్సార్‌సీపీని మరింత రాజకీయంగా ఒంటరిని చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఇంకా తేలని రాష్ట్రాల పంచాయితీ..పుష్కర కాలమైన బదిలీ కాని ఆస్తులు

హైదరాబాద్, రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లైనా ఇంకా రెండు రాష్ట్రాల మధ్య ప్రభుత్వ భవనాల పంపకాలు పూర్తి కాలేదు. హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలను ఆంధ్రప్రదేశ్ సర్కా?ర్ ఇంకా తెలంగాణకు అప్పగించలేదు. కొన్ని భవనాలను ఖాళీ చేసినప్పటికీ వాటిని అప్పగించలేదు. మరికొన్ని భవనాల్లో ఏపీ ఉద్యోగులు కొనసాగుతున్నారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్ సహా కీలక ఆస్తుల బదిలీ కూడా పెండింగ్‌లోనే ఉంది. ఆస్తుల విభజన, నదీ జలాల పంపకం వంటి అంశాలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన జరిగి పుష్కర కాలం పూర్తి అయిపోయింది. హైదరాబాద్ నగరం ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు కొనసాగింది. ఆ గడువు కూడా తీరిపోయి 2 ఏళ్లు గడిచింది. అయితే ఈ 12 ఏళ్లు పూర్తి అయినా రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన అంశం ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ మధ్య పలు సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉంటున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోని ప్రభుత్వ భవనాల బదిలీ ముందుకు సాగడం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం హైదరాబాద్‌లోని మొత్తం 2,565 ప్రభుత్వ భవనాల్లో 589 భవనాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. మిగిలిన 1,976 భవనాలను తెలంగాణకు అప్పగించారు. అయితే ఉమ్మడి రాజధాని గడువు ముగిసిన తర్వాత ఈ భవనాలను తెలంగాణకు అప్పగించాలని అప్పుడే తేల్చి చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఆ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు. పాటిగడ్డ, బంజారాహిల్స్, కుందన్‌బాగ్, ఎర్రమంజిల్, సైఫాబాద్, మలక్‌పేట్, ఖలాదేరా, మదన్నపేట వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ భవనాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతున్నాయి. తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. మొత్తం 589 భవనాల్లో 221 భవనాల్లో ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా.. మరో 368 భవనాలను వారు ఖాళీ చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వానికి మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా అప్పగించలేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పెండి



ంగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు 2024 జూలై 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం అయి చర్చించారు. అనంతరం అధికారులు, మంత్రుల కమిటీలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. అయితే ఈ మీటింగ్ జరిగి కూడా 2 ఏళ్లు గడిచినా ఆస్తుల పంపకాల విషయంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వంటి కీలక ప్రభుత్వ భవనాల బదిలీ కూడా ఏపీ, తెలంగాణ మధ్య వివాదంగానే కొనసాగుతోంది. ఈ భవనాన్ని తిరిగి అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా.. షెడ్యూల్-9, షెడ్యూల్-10 కింద ఆస్తుల విభజనతో పాటు ఇతర పెండింగ్ అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో ఆ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఆధీనంలో ఉన్న భవనాల్లో మలక్‌పేట్‌లోనే అత్యధికంగా 308 భవనాలు ఉన్నాయి. పాటిగడ్డలో 95, ఎర్రమంజిల్‌లో 67, కుందన్‌బాగ్‌లో 44, బంజారాహిల్స్‌లో 33, ఖలాదేరాలో 13, సైఫాబాద్‌లో 12, పంజాగుట్టలో 9, మదన్నపేటలో 8 భవనాలు ఇప్పటికీ ఏపీ వద్దే ఉన్నాయి. ఆస్తుల విభజనతో పాటు నదీ జలాల పంపకం, ప్రాజెక్టుల అనుమతులు వంటి పలు కీలక అంశాలు

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140